సాక్షి
పశ్చిమగోదావరి
బుధవారం । 10 । జనవరి । 2024



నెలంతా ఉత్సవమే

భీమవరంలో మావుళ్లమ్మ ఆలయ వార్షికోత్సవాలు ఏటా జనవరి 13 నుంచి ఫిబ్రవరి వరకు జరుగుతుంటాయి. నెలంతా ఉత్సవాలు జరగడం ఇక్కడి ప్రత్యేకత. 8లో ▸



నందీశ్వరునికి అభిషేకం

పాలకొల్లు సెంట్రల్: శ్రీ క్షీరారామలింగేశ్వర స్వామి ఆలయంలో నందీశ్వరునికి త్రయోదశి సందర్భంగా 11 ద్రవ్యాలతో తొలిసారి అభిషేకం చేశారు.



ఘనంగా తిరువీధి సేవ

ద్వారకాతిరుమల: ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా మంగళవారం క్షేత్రంలో నిర్వహించిన చినవెంకన్న తిరువీధి సేవ భక్తులకు నేత్రపర్వమైంది.

మరింత పటిష్టంగా నిఘా

సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో రేంజ్ పరిధిలో శాఖాపరంగా తీసుకోవాల్సిన చర్యలపై పోలీసు శాఖ దృష్టి సారించింది. సరిహద్దు చెక్‌పోస్టులను పటిష్టపరిచి నగదు, మద్యం అక్రమ రవాణాపై మరింత అప్రమత్తంగా ఉండటం, లైసెన్స్ వెపన్లను సరెండర్ చేయించడం, సమస్యాత్మక వ్యక్తుల బైండోవర్లు, నేరస్తులు, రౌడీలపై పీడీ యాక్ట్ కేసుల నమోదు, పాత నేరస్తుల కదలికలు.. ఇలా అనేక కీలక అంశాలపై మరింత నిఘా పెంచింది. వీటిపై ప్రతి వారం రేంజ్ పరిధిలోని జిల్లా ఎస్పీలతో ఏలూరు రేంజ్ ఐజీ జీవీజీ అశోక్‌కుమార్ సమీక్ష నిర్వహిస్తూ కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నారు.

- సార్వత్రిక ఎన్నికలకు పోలీస్ శాఖ సమాయత్తం
- రేంజ్ పరిధిలోని జిల్లాల్లో 35 చెక్‌పోస్టుల ఏర్పాటు
- పొరుగు రాష్ట్రాల నుంచి మద్యం రవాణాపై తనిఖీలు
- 179 కేసుల్లో రూ.86.59 లక్షల నగదు సీజ్



భారీగా మద్యాన్ని సీజ్ చేసిన ఎస్‌ఈబీ అధికారులు (ఫైల్)

సాక్షి ప్రతినిధి, ఏలూరు: సార్వత్రిక ఎన్నికలకు గడువు సమీపిస్తున్న తరుణంలో పోలీస్ శాఖ నిఘా పెంచింది. ఇప్పటికే గత నెలలో కేంద్ర ఎన్నికల సంఘం సమీక్షలు నిర్వహించి చెక్‌పోస్టులు పటిష్టపరిచి నిఘా పెంచడంతో పాటు తనిఖీలు ఎక్కువగా చేయాలని ఆదేశించిన క్రమంలో పోలీస్ శాఖ ఆ మేరకు ప్రత్యేక చర్యలు తీసుకుంది. రేంజ్ పరిధిలోని ఏలూరు, పశ్చిమగోదావరి, కాకినాడ, బీఆర్ అంబేడ్కర్ కోనసీమ, తూర్పుగోదావరి, కృష్ణా జిల్లాల ఎస్పీలతో ఇప్పటికే రెండు పర్యాయాలు సమీక్ష నిర్వహించారు. ఈ క్రమంలో ఆరు జిల్లాల్లో ఇప్పటి వరకు 8,505 మందిపై బైండోవర్ కేసులు నమోదు చేసి ముగ్గురిపై పీడీ యాక్ట్ కేసులు నమోదు చేశారు. రౌడీ షీటర్లు, సమస్యాత్మక వ్యక్తులు, బెట్టింగ్ రాయుళ్లు, పేకాటరాయుళ్లపై ఎక్కువ బైండోవర్ కేసులు నమోదయ్యాయి. ఈ నెల 15వ తేదీలోగా లైసెన్స్‌డ్ ఆయుధాలన్నింటిని జిల్లా ఎస్పీ కార్యాలయంలో సరెండర్ చేయాలని లైసెన్స్‌దారులందరికీ నోటీసులు జారీ చేశారు. ఇప్పటివరకు 751 ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు సెక్యూరిటీ సిబ్బంది, అత్యవసర సేవలు, అనుమతి ఉన్న సెక్యూరిటీ సంస్థలకు మాత్రమే మినహాయింపు ఇచ్చి మిగిలినవారందరూ తప్పనిసరిగా ఆయుధాలు డిపాజిట్ చేసేలా ఎస్పీలు సమీక్షిస్తున్నారు. ఇక పొరుగు రాష్ట్రాల నుంచి మద్యం, సారా రవాణా కట్టడిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టారు.

తనిఖీలు ముమ్మరం

తెలంగాణ ఎన్నికల సమయంలో సరిహద్దు జిల్లాల్లో ఉన్న చెక్‌పోస్టులతో పాటు అదనంగా మరిన్ని చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి సరిహద్దు నిఘా నిరంతర తనిఖీలు ముమ్మరం చేశారు. కాకినాడ జిల్లాలో 2, కోనసీమలో 2, తూర్పుగోదావరిలో 5, ఏలూరు జిల్లాలో 7, పశ్చిమగోదావరిలో 2, కృష్ణా జిల్లాలో 17 మొత్తం 35 చెక్‌పోస్టులు సిద్ధం చేసి సిబ్బందిని నియమించారు. దీంతో పాటు మొబైల్ చెక్‌పోస్టులు, స్పెషల్ స్క్వాడ్‌లను నియమించి తనిఖీలు ముమ్మరం చేస్తున్నారు.

అలాగే మద్యం రవాణా, అక్రమ అమ్మకాలపైనా కేసులు నమోదు చేస్తున్నారు. రేంజ్ పరిధిలో 116 కేసుల్లో 84 మందిని అరెస్టు చేసి 1,790 లీటర్ల మద్యాన్ని సీజ్ చేశారు. దీని విలువ రూ.3.55 లక్షలు. 10 కేసులు నమోదు చేసి 32,840 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశారు. అలాగే పొరుగు రాష్ట్రాల నుంచి జిల్లాకు రవాణా చేస్తున్న మద్యానికి సంబంధించి 68 కేసులు నమోదు చేసి 375.36 లీటర్ల మద్యాన్ని సీజ్ చేసి 73 మందిని అరెస్టు చేశారు. మద్యం విలువ రూ.2.21 లక్షలుగా ఉంది.

పకడ్బందీగా చర్యలు



ఆరు జిల్లాల్లో గత నెల 26 నుంచి ఈ నెల 4వ తేదీ వరకు వారం రోజుల వ్యవధిలో 179 కేసులు నమోదు చేసి రూ.86.59 లక్షల నగదు సీజ్ చేశాం. చెక్‌పోస్టులు కట్టుదిట్టం చేయడంతో పాటు ఎన్‌ఫోర్స్‌మెంట్ తనిఖీలు ముమ్మరం చేశాం. సంక్రాంతి నేపథ్యంలో ముందస్తుగా రేంజ్ పరిధిలోని జిల్లాల్లో పరిస్థితిని సమీక్షించి పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నాం.

– జీవీజీ అశోక్‌కుమార్, ఏలూరు రేంజ్ ఐజీ

అందరికీ సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యం



చినఅమిరం వైద్య శిబిరంలో వృద్ధుడిని ఆరా తీస్తున్న డీఎంహెచ్‌ఓ మహేశ్వరరావు

భీమవరం అర్బన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి ఒక్కరికి సంపూర్ణ ఆరోగ్యం చేకూర్చేందుకు వైద్యాన్ని ప్రజలకు చేరువ చేస్తున్నారని డీఎమ్‌హెచ్‌ఓ మహేశ్వరరావు అన్నారు. భీమవరం మండలంలోని చినఅమిరంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష ఫేజ్–2 కింద ఏర్పాటు చేసిన మెగా వైద్య శిబిరాన్ని డీఎంహెచ్‌ఓ సందర్శించారు. ఈ సందర్భంగా స్టాల్స్‌ను డీఎంహెచ్‌ఓ పరిశీలించి, రోగులకు అందిస్తున్న వైద్య సదుపాయాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యాధికారులతో బృందాల ద్వారా ఇంటింటికి తిరిగి అనారోగ్యం ఉన్నవారికి బీపీ, షుగర్, రక్తపరీక్షలు చేసి వారికి ఉచితంగా మందులు అందిస్తున్నామన్నారు. గర్భస్థ శిశువు నుంచి వృద్ధుల వరకు వైద్యం చేరువ చేస్తూ సంపూర్ణ ఆరోగ్యం పొందేందుకు ప్రభుత్వం వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చిందన్నారు. గుండె, కిడ్నీ, ఊపిరితిత్తులు, ఆర్థోపెడిక్ తదితర ఖరీదైన వైద్యాన్ని ఆరోగ్య శ్రీ ద్వారా రూ.25 లక్షలు వరకు ప్రభుత్వమే భరిస్తోందన్నారు. పేదల ఆరోగ్యాన్ని సీఎం వైఎస్ జగన్ భద్రత కల్పిస్తున్నారని, ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిని అరుణ రాణి, హెల్త్ సూపర్ వైజర్లు, ఏఎన్‌ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

న్యూస్‌రీల్

సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్కరికీ అందించాలి



తూర్పుపాలెంలో వలంటీర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీరంగనాథరాజు

పెనుగొండ: అర్హులైన ప్రతి పేదవానికి సంక్షేమ ఫలాలు అందించేందుకు కృషి చేయాలని ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. మంగళవారం తూర్పుపాలెంలో ఆచంట మండలం వల్లూరు, పెనుగొండ మండలం సిద్ధాంతం గ్రామాలకు చెందిన వలంటీర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేశారన్నారు. రానున్న రోజుల్లో మరింత సంక్షేమం అందించడానికి సీఎం జగన్ ప్రణాళిక సిద్ధం చేస్తున్నారన్నారు. సీఎం జగన్ ఆశయాలకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో ప్రతి ఒక్కరికీ సంక్షేమం అందేలా వలంటీర్లు కృషి చేయాలన్నారు. ప్రతిపక్షాలు విషం జల్లుతున్నా సీఎం వైఎస్ జగన్ వలంటీర్లకు అండగా నిలుస్తున్నారన్నారు. వలంటీర్ వ్యవస్థ దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. జెడ్పీటీసీ సభ్యులు గుంటూరి పెద్దిరాజు, ఏఎంసీ చైర్మన్ చిల్లే లావణ్య, వైస్ ఎంపీపీ పాలపర్తి సుబ్రహ్మణ్యం, ఎంపీటీసీ చిన్నం ఏడుకొండలు పాల్గొన్నారు.

కోడిపందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు

ఏలూరు (మెట్రో): జిల్లాలో కోడిపందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ హెచ్చరించారు. ఏలూరు కలెక్టరేట్‌లో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఉమ్మడి రాష్ట్ర హైకోర్టు 2016లో జారీ చేసిన ఉత్తర్వుల మేరకు కోడిపందేలు, బెట్టింగ్‌లు నిర్వహించడం, ప్రోత్సహించడం వంటివి చట్టవిరుద్ధమన్నారు. హైకోర్టు ఉత్తర్వులను అతిక్రమిస్తే సంబంధిత చట్టాల ప్రకారం శిక్షార్హులన్నారు. జిల్లాలో ఎవరైనా ఉత్తర్వులను అతిక్రమిస్తే ఆ సమాచారాన్ని కలెక్టర్ కార్యాలయంలోని కంట్రోల్ రూమ్ నంబర్ 08812–224519కు ఫోన్ చేసి తెలియజేయాలని, అలాగే ఫొటోలు, వీడియోలను 94910 41428 వాట్సాప్ నంబర్‌కు పంపించాలని కోరారు. అదే విధంగా జిల్లా ఎస్పీ, ఆర్డీఓ కార్యాలయాల్లో కూడా కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేశామన్నారు. ఎస్పీ కార్యాలయం 95503 51100, ఏలూరు ఆర్‌డీఓ 08812–232044, నూజివీడు సబ్ కలెక్టర్ 08656–232717, జంగారెడ్డిగూడెం ఆర్‌డీఓ 85006 68001 నంబర్లకు సమాచారం అందించవచ్చన్నారు.

25లోగా గిడ్డంగులు సిద్ధం కావాలి

ఏలూరు (మెట్రో): జిల్లాలో 43 బహుళార్థ ప్రయోజన గిడ్డంగులు, మరో 18 గిడ్డంగుల డ్రయింగ్ యార్డ్‌తో సహా నిర్మాణ పనులను ఈ నెల 25వ తేదీ నాటికి పూర్తి చేయాలని జేసీ బి.లావణ్యవేణి మార్కెటింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. ఏలూరు జిల్లాలో ఫేజ్–1లో చేపట్టిన గిడ్డంగుల పురోగతిపై కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో మంగళవారం మార్కెటింగ్ అధికారులు, కాంట్రాక్టర్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. బిల్లుల చెల్లింపు ప్రక్రియకు ఆలస్యం అవుతుందని, దీనిని అధిగమించేందుకు త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేసి, రానున్న 15 రోజులలో లక్ష్యాన్ని పూర్తి చేయాలని సూచించారు. జిల్లాలో ఫేజ్–1లో 43 గిడ్డంగుల నిర్మాణానికి గాను 41 గిడ్డంగులు వివిధ దశల్లో నిర్మాణంలో ఉండగా అందులో 18 గిడ్డంగుల నిర్మాణం పూర్తి కాగా, 2 గిడ్డంగులు మాత్రమే డ్రయింగ్ యార్డ్‌తో సహా పూర్తయ్యాయని అధికారులు తెలిపారు.

'సామాజిక సమత'కు విస్తృత ఏర్పాట్లు

ఏలూరు (టూటౌన్): జిల్లాలో సామాజిక సమత కార్యక్రమానికి విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు డీఆర్‌డీఏ పీడీ ఆర్.విజయరాజు చెప్పారు. స్థానిక డీఆర్‌డీఏ కార్యాలయంలో సామాజిక సమత సంకల్పం కార్యక్రమ నిర్వహణ ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో మంగళవారం సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ ఈ నెల 19న విజయవాడలో అంబేడ్కర్ కాంస్య విగ్రహం ఆవిష్కరణ, స్మృతి వనం ప్రారంభం సందర్భంగా ఏలూరు జిల్లాలో ఈ నెల 11వ తేదీన ఏలూరు కలెక్టరేట్‌లో అంబేడ్కర్ జీవిత చరిత్ర తెలియజేసే ఛాయాచిత్ర ప్రదర్శన, పుస్తక ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాలు, జిల్లా స్థాయి కాన్ఫరెన్స్ నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నామన్నారు. అంబేడ్కర్ చూపిన మార్గంలో పయనిస్తామని మద్దతు తెలుపుతూ ప్రతిజ్ఞ చేస్తూ ఫ్లెక్సీ బ్యానర్‌పై సంతకం చేసేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. జెడ్పీ సీఈఓ కేఎస్ఎస్ సుబ్బారావు, డీపీఓ టి.విశ్వనాథ శ్రీనివాస్, సోషల్ వెల్ఫేర్ జేడీ జయప్రకాష్, నగర పాలక సంస్థ కమిషనర్ ఎస్.వెంకట కృష్ణ పాల్గొన్నారు.

సంక్షేమ పాలనకు నాంది జగన్ పాదయాత్ర



రేలంగిలో కేక్ కట్ చేస్తున్న మంత్రి కారుమూరి నాగేశ్వరరావు



బువ్వనపల్లిలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వాసుబాబు

ఇరగవరం: రాష్ట్రంలో నాడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చేపట్టిన ప్రజా సంకల్పయాత్ర.. సంక్షేమ పాలనకు నాంది అని రాష్ట్ర పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. వైఎస్ జగన్ చేపట్టిన ప్రజా సంకల్ప యాత్ర ఐదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా రేలంగిలో మంగళవారం మహానేత వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి కారుమూరి మాట్లాడుతూ వైఎస్సార్ పాలన కన్నా మిన్నగా నవరత్నాల పథకాలతో సీఎం వైఎస్ జగన్ అన్ని వర్గాల ప్రజలకు ప్రయోజనం చేకూర్చారన్నారు. బాపూజీ గ్రామ స్వరాజ్యం కలను సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సాకారం చేశారన్నారు. ఏపీలో విద్య అగ్రపథానికి చేరుకుంటుందంటే ఆ ఘనత సీఎం వైఎస్ జగన్‌కే దక్కుతుందన్నారు. రాష్ట్రంలో ప్రజల జీవన స్థితిగతులను మెరుగుపర్చేలా సంక్షేమ పాలనకు అందిస్తున్నారన్నారు. శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ గుబ్బల తమ్మయ్య, అత్తిలి ఏఎంసీ చైర్మన్ బుద్ధారాతి భరణీ ప్రసాద్, పార్టీ తణుకు, ఇరగవరం, అత్తిలి మండల అధ్యక్షులు బోడపాటి వీర్రాజు, కొప్పిశెట్టి దుర్గా ప్రసాద్, పైబోయిన సత్యనారాయణ, రేలంగి సర్పంచ్ చేబ్రోలు స్వరాజ్యం, ఎంపీటీసీ సభ్యులు కిరణ్మయి, మహాలక్ష్మి, పులుపు అనిల్ కుమార్, సునీల్ పాల్గొన్నారు.

రాష్ట్ర చరిత్రలో మైలురాయి

నిడమర్రు: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిపక్ష నేత హోదాలో చేసిన ప్రజాసంకల్పయాత్ర రాష్ట్ర చరిత్రలో ఓ మైలురాయిగా నిలిచిందని ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. ప్రజా సంకల్పయాత్ర ముగిసి ఐదు వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం బువ్వనపల్లిలో మహానేత వైఎస్సార్ విగ్రహానికి ఎమ్మెల్యే వాసుబాబు పార్టీ శ్రేణులతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. పాదయాత్రలో జనం కష్టాలు స్వయంగా తెలుసుకుని మేనిఫెస్టోలో 98 శాతం హామీలు అమలు చేసిన నాయకుడిగా రాష్ట్ర ప్రజల హృదయాల్లో సీఎం వైఎస్ జగన్ చెరగని ముద్ర వేశారన్నారు. మండల కన్వీనర్ సంకు సత్యకుమార్, పార్టీ స్టేట్ యూత్ జాయింట్ సెక్రటరీ సంకు నాగేశ్వరబాబు, సచివాలయాల కన్వీనర్ నౌడు అచ్యుత రామారావు, ఉపసర్పంచ్ వెజ్జు నరేష్ పాల్గొన్నారు.

అంబేడ్కర్ అందరివాడు

శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు



భీమవరంలో అంబేడ్కర్ విగ్రహం వద్ద మాట్లాడుతున్న మండలి చైర్మన్ మోషేన్‌రాజు

భీమవరం (ప్రకాశం చౌక్): రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అందరివాడు అని శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు అన్నారు. విజయవాడలో ఈ నెల 19న జరగనున్న అంబేడ్కర్ 125 అడుగుల కాంస్య విగ్రహావిష్కరణలో భాగంగా పట్టణంలో మంగళవారం నిర్వహించిన జనభాగీదారి కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అంబేడ్కర్ ఎంతో దార్శనికత గల నాయకుడు అని, ప్రపంచ మేధావి అని కీర్తించారు. అంబేడ్కర్ ఒక కులానికి, మతానికి చెందిన నాయకుడు కాదని, యావత్ భారతదేశం గర్వించదగ్గ నాయకుడన్నారు. ఆ మహానుభావుని 125 అడుగుల కాంస్య విగ్రహాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఈ నెల 19న ఆవిష్కరించనున్నారని, ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రజలు కులమతాలకు అతీతంగా పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. తొలుత పీపీ రోడ్డులోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆర్డీఓ జి.శ్రీనివాసులురాజు, మునిసిపల్ కమిషనర్ ఎస్.శ్యామల, ఎ.వీరయ్య, ఎస్.విజయకుమార్, పి.రాజబాబు, కేసీ రాజు, కోనా జోసెఫ్, బి.రమేష్ బాబు, ఈ.శేఖర్‌బాబు పాల్గొన్నారు.

చిరు వ్యాపారులకు తోడుగా..

- వ్యాపారులకు ప్రయోజనకరంగా జగనన్న తోడు పథకం
- ఏలూరు జిల్లాలో 8 విడతల్లో 1,93,070 మందికి లబ్ధి
- మొత్తం రూ.194.66 కోట్ల మేర వడ్డీ లేని రుణాలు
- 11న 8వ విడత నిధులు విడుదల చేయనున్న సీఎం జగన్
- జిల్లాలో 16,289 మందికి చేకూరనున్న రూ.16.29 కోట్ల లబ్ధి



ఏలూరు సీఆర్‌ఆర్ కళాశాల సెంటర్‌లో కూరగాయల వ్యాపారం నిర్వహిస్తున్న చిరు వ్యాపారి

ఏలూరు (టూటౌన్): చిరు వ్యాపారులకు, సంప్రదాయ వృత్తిదారులకు జగనన్న తోడు పథకం అక్కరకు వచ్చిందంటూ లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అన్ని వర్గాల ప్రజలను ఆదుకునే కార్యక్రమంలో భాగంగా 2020 సంవత్సరంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న తోడు పథకం ప్రవేశపెట్టారు. దీని ద్వారా వీధి వ్యాపారులు, రోడ్డు పక్కన, బహిరంగ ప్రదేశాల్లో కూరగాయలు, టిఫిన్ సెంటర్ల వంటి రోజువారీ వ్యాపారాలు చేసుకునే చిరు వ్యాపారులతో పాటు సంప్రదాయ వృత్తులు చేసుకుని జీవనం సాగించే లేసువర్కు పనివారు, కళంకారీ, ఏటికొప్పాక, కొండపల్లి బొమ్మలు, లెదర్ వస్తువుల తయారీ, బొబ్బిలి వీణ, బ్రాస్ క్రాఫ్ట్స్ వంటి పనులు చేసే వారికి ప్రయోజనం చేకూరుతుంది. అర్హులైన వ్యాపారులకు బ్యాంకుల ద్వారా నేరుగా రూ.10 వేలు వడ్డీ లేని రుణం పొందేలా ఏర్పాట్లు చేశారు. వ్యాపారులు చెల్లించాల్సిన వడ్డీని ప్రభుత్వమే చెల్లించే విధంగా వడ్డీ రాయితీని అందజేస్తున్నారు.

ఈ పథకం ప్రారంభించి ఇప్పటికే ఏడు విడతలుగా వడ్డీలేని రుణాలు అందించడంతో పాటు, వడ్డీ రాయితీ సొమ్మును సైతం జమ చేశారు. వ్యాపారులు తీసుకున్న రూ.10 వేలను ఏడాదిలోపు కచ్చితంగా చెల్లించిన వారికి ప్రభుత్వం వడ్డీ రాయితీని అందజేస్తోంది. ఈ క్రమంలో ఈ నెల 11న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న 'తోడు' పథకంలో 8వ విడత నిధులు విడుదల చేయనున్నారు.

8వ విడతలో ఏలూరు జిల్లాలో లబ్ధి ఇలా..

జగనన్న తోడు పథకంలో 8వ విడత నిధులను ప్రభుత్వం ఈ నెల 11న విడుదల చేస్తుంది. ఏలూరు జిల్లా పరిధిలో మొత్తం 16,289 మందికి రూ.16.29 కోట్ల మేర ప్రయోజనం చేకూరనుంది. దీనికి సంబంధించి ఇప్పటికే డీఆర్‌డీఏ, మెప్మా సంస్థలు లబ్ధిదారుల వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపర్చారు.

ఇప్పటివరకు రూ.194.66 కోట్ల అందజేత

జగనన్న తోడు పథకంలో 8వ విడత విడుదల చేయనున్న నిధులతో కలుపుకుని ఇప్పటివరకు 1,93,070 మందికి రూ.194.66 కోట్ల మేరకు లబ్ధి చేకూరనుంది. మొదటి నాలుగు విడతల్లో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పరిధిలో 1,31,279 మందికి రూ.131.27 కోట్లను జగనన్న తోడు పథకంలో అందించారు. జిల్లాల విభజన అనంతరం ఏలూరు జిల్లా పరిధిలో 5వ విడత నుంచి 8వ విడత వరకు 61,791 మందికి రూ.61.80 కోట్లు అందించారు.

జగనన్న తోడు పథకం లబ్ధిదారుల వివరాలు

ఫేజ్	లబ్ధిదారులు	మొత్తం లబ్ధి (రూ.కోట్లలో)
ఉమ్మడి పశ్చిమగోదావరి		
1 వ విడత	56,006	56.00
2 వ విడత	25,321	25.32
3, 4 విడతలు	49,952	49.95
ఏలూరు జిల్లా		
5 వ విడత	17,721	17.72
6 వ విడత	6,733	6.73
7 వ విడత	21,048	21.05
8 వ విడత	16,289	16.29
మొత్తం	1,93,070	193.07

కొండంత అండనిస్తోంది



మాలాంటి వీధి వ్యాపారులకు జగనన్న తోడు పథకం కొండంత అండనిచ్చింది. ప్రైవేటు అప్పులు చేయాల్సిన బాధ తప్పింది. క్రమం తప్పకుండా రుణాన్ని చెల్లించి వడ్డీ రాయితీని పొందే అవకాశం ఏర్పడింది. వీధి వ్యాపారాలు చేసుకునే మాలాంటి వారికి ప్రభుత్వం అందజేస్తున్న సహకారం మరువలేనిది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు.

– జొన్నకూటి గంగరాజు, కూరగాయల వ్యాపారి, ఏలూరు

చిరు వ్యాపారులకు ఎంతో ఉపయోగం



జగనన్న తోడు పథకం చిరు వ్యాపారులకు ఎంతో ఉపయోగకరంగా ఉంది. దీంతో వారి ముఖాల్లో సంతోషాలు కనిపిస్తున్నాయి. రోజువారీ వడ్డీల బాధ తప్పింది. నేరుగా బ్యాంకు నుంచి రూ.10 వేలు వడ్డీ లేని అప్పు తీసుకుని వ్యాపారంలో పెట్టుబడిని సొంతంగా పెట్టుకోగలుగుతున్నారు. నెల నెలా వారికి వచ్చే లాభాన్ని బట్టి వాయిదాను కట్టుకుంటున్నారు. వడ్డీ రాయితీని ప్రభుత్వం సకాలంలో చెల్లిస్తోంది.

– ఆర్ విజయరాజు,పీడీ, డీఆర్‌డీఏ,ఏలూరు

అప్పు కోసం అగచాట్లు లేవు



పట్టణ ప్రాంతాల్లోని చిరు వ్యాపారులకు జగనన్న తోడు ఎంతో అక్కరకు వచ్చింది. రోజూ పెట్టుబడికి ప్రైవేట్ వ్యక్తులను అప్పుల కోసం ఆశ్రయించాల్సిన అవసరం లేకుండా పోయింది. చిరు వ్యాపారులు సొంత కాళ్లపై నిలబడేలా పథకం దోహదపడింది. ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల పరిధిలోని పట్టణ ప్రాంతాల్లోని చిరు వ్యాపారులకు మెప్మా ఆధ్వర్యంలో సహకారాన్ని అందజేస్తున్నాం.

– బి.ఇమ్మానియేలు, పీడీ, మెప్మా, ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాలు

మైనర్ల పెళ్లికి యత్నిస్తే జైలే



మాట్లాడుతున్న డీసీపీఓ సూర్యచక్రవేణి

పెదవేగి: పద్దెనిమిదేళ్ల లోపు పిల్లలకు పెళ్లి చేయడానికి ప్రయత్నిస్తే జైలు శిక్ష తప్పదని డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ అధికారిణి సూర్యచక్రవేణి హెచ్చరించారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, జిల్లా బాలల సంరక్షణా యూనిట్ ఆధ్వర్యంలో బేటి బచావో – బేటి పడావో కార్యక్రమంలో భాగంగా అమ్మపాలెంలో మంగళవారం బాల్య వివాహ నిషేధ చట్టంపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. బాల్య వివాహాల వలన కలిగే అనర్థాలను వివరించారు. 18 సంవత్సరాల లోపు పిల్లలకు పెళ్లి చేయడానికి ఎవరైన ప్రయత్నిస్తే వారికి ఒక రూ.లక్ష జరిమానా, రెండేళ్ల జైలు శిక్ష విధిస్తారన్నారు. మైనర్ల వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేసి వారిని నిత్యం పర్యవేక్షించాలని గ్రామ సచివాలయంలో మహిళా సంరక్షణ కార్యదర్శులకు సూచించారు. అలాగే సంబంధిత అధికారులు కూడా దీనిపై పర్యవేక్షించాలన్నారు. చైల్డ్ హెల్ప్ లైన్ కో–ఆర్డినేటర్ వైవీ రాజు మాట్లాడుతూ మైనర్లకు పెళ్లి చేయడానికి ప్రయత్నిస్తే వెంటనే దగ్గరలోని అంగన్‌వాడీ కార్యకర్తకు లేదా గ్రామ సచివాలయ సిబ్బంది, మహిళా సంరక్షణా కార్యదర్శికి లేదా స్కూల్ టీచర్, వీఆర్వోకు సమాచారం అందించాలన్నారు. అలాగే 1098 టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని కోరారు. ఎన్‌జీవో ప్రతినిధి ఎస్.రవిబాబు, పంచాయతీ సెక్రెటరీ విజయ రమేష్, మహిళా సంరక్షణా కార్యదర్శి ఎం. కావ్య, కుసుమ, కె.సౌజన్య పాల్గొన్నారు.

క్లుప్తంగా

మావుళ్లమ్మ హుండీ ఆదాయం లెక్కింపు

భీమవరం (ప్రకాశంచౌక్): స్థానిక మావుళ్లమ్మ దేవస్థానానికి సంబంధించిన హుండీ ఆదాయాన్ని మంగళవారం అధికారులు లెక్కించారు. 40 రోజులకు గానూ హుండీలను తెరిచి లెక్కించగా రూ. 27,47,385 ఆదాయం వచ్చిందని సహాయ కమిషనర్, ఈఓ యర్రంశెట్టి భద్రాజీ విలేకరులకు తెలిపారు. బంగారం 64.600 గ్రాములు, వెండి 153.700 గ్రాములు వచ్చిందని వివరించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ మానేపల్లి నాగేశ్వరరావు, ధర్మకర్తలు ముత్యాల వెంకట రామారావు, చెల్లంకి నాగ శేషగిరి(గిరి), మావూరి సుందరరావు, రామాయణం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

దాడి చేసిన వ్యక్తికి నాలుగేళ్ల జైలు

పాలకొల్లు సెంట్రల్: ఒక వ్యక్తిపై దాడి చేసిన ఘటనలో ముద్దాయికి నాలుగేళ్లు జైలు శిక్ష విధించారు. మంగళవారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం 2023, జూలై 20న రోడ్డుపై వెళ్తున్న వడ్డాది ఏసును మద్యం మత్తులో ఉన్న శరత్‌బాబు ఆపి డబ్బులు కోసం దాడి చేయడంతో ఏసుకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేయగా మంగళవారం కోర్టులో తుది విచారణ జరిపిన జడ్జి వై.శ్రీనివాసరావు ముద్దాయి శరత్‌కు నాలుగేళ్లు జైలు శిక్ష, రూ. 100 జరిమానా విధించినట్లు తెలిపారు. జరిమానా కట్టలేని పరిస్థితిలో మరో నెల రోజులు పాటు సాధారణ జైలు శిక్ష విధించారు. పట్టణ సీఐ దారావత్తు రాంబాబు పర్యవేక్షణలో ఎస్సై బాదం శ్రీనివాసరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు.

హత్యాయత్నం కేసులో రెండేళ్ల జైలు

మండవల్లి: పోలీస్ కానిస్టేబుల్‌పై హత్యాయత్నం చేసిన వ్యక్తికి మంగళవారం కైకలూరు అసిస్టెంట్ సెషన్స్ జడ్జి వీవీఎస్‌వీ లక్ష్మి రెండేళ్ల జైలు శిక్ష విధించారు. వివరాల ప్రకారం కైకలూరు పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పని చేస్తున్న జి.చంటిబాబుపై వి.సత్యనారాయణ అనే వ్యక్తి దాడి చేశాడు. ఈ ఘటనపై 2020లో క్రైమ్ నంబరు 284 కింద కేసు నమోదు చేశారు. వి.సత్యనారాయణపై నేరం రుజువు కావడంతో నిందితుడికి రెండేళ్ల జైలు శిక్ష, రూ. 200 జరిమానా విధించారని ఎస్సై సీహెచ్ ఎస్ రామచంద్రమూర్తి పేర్కొన్నారు.

కళా రంగానికి ఆదరువు

ఉత్సవాలకు నెలవు



మావుళ్లమ్మ ఉత్సవాల్లో పౌరాణిక నాటక ప్రదర్శన (ఫైల్)



మావుళ్లమ్మ ఉత్సవాలకు సిద్ధమవుతున్న భారీ సెట్టింగ్‌లు

- మావుళ్లమ్మకు నెలంతా ఉత్సవాలే
- జనవరి 13 నుంచి నెల రోజుల పాటు నిర్వహణ
- రోజంతా కళా ప్రదర్శనలు, పౌరాణిక నాటకాలు

సాక్షి, భీమవరం: గ్రామ దేవతల ఉత్సవాలు రెండు మూడు రోజులు నిర్వహించడం పరిపాటి. అక్కడక్కడా వారం, పక్షం రోజుల పాటు నిర్వహించినా చాలావరకు తీర్థమే చేస్తుంటారు. కానీ భీమవరం ఇలవేల్పుగా పూజలందుకుంటున్న మావుళ్లమ్మకు నెలంతా ఉత్సవమే. అబ్బురపరిచే భారీ విద్యుత్ సెట్టింగులు, సాయంత్రం నుంచి మరుసటి రోజు ఉదయం వరకు సాగే కళా ప్రదర్శనలు, వేలాదిగా తరలివచ్చే భక్తుల కోలాహలంతో నెల రోజుల పాటు జరిగే ఉత్సవాలు రాష్ట్రవ్యాప్తంగా ఖ్యాతిగాంచాయి.

59 ఏళ్లుగా నిర్వహణ

మావుళ్లమ్మ ఆలయం వద్ద నీరుల్లి కూరగాయలు పండ్ల వర్తక సంఘం 59 సంవత్సరాలుగా ఉత్సవాలు నిర్వహిస్తోంది. ఈ ఏడాది 60వ వార్షిక ఉత్సవాలు నిర్వహించేందుకు పనులు శరవేగంగా సాగుతున్నాయి. మొదట్లో రూ.5 వేలతో మొదలైన ఉత్సవాల నిర్వహణ ఖర్చు ఇప్పుడు రూ.కోటి దాటింది. ఏటా జనవరి 13న మొదలై ఫిబ్రవరి రెండో శుక్రవారం వరకూ ఉత్సవాలు జరుగుతాయి. ఈ ఏడాది కూడా ఉత్సవ కమిటీ అధ్యక్షుడు రామాయణం గోవిందరావు, ఉపాధ్యక్షుడు కొప్పుల సత్తిబాబు, కార్యదర్శి కొప్పుల రంగారావు, నీరుల్లి కూరగాయలు పండ్ల వర్తక సంఘం అధ్యక్షుడు తుటారవు ఏడు కొండలు, కార్యదర్శి మానే భాస్కరరావు ఆధ్వర్యంలో ఉత్సవాలు నిర్వహించనున్నారు.

సంప్రదాయ కళలకు పట్టం

అశ్లీలతకు తావివ్వకుండా ఆరంభం నుంచి సంప్రదాయ కళలకు ఉత్సవ కమిటీ ప్రాధాన్యమిస్తోంది. రోజూ సాయంత్రం భజనలు, పారాయణలతో మొదలయ్యే సాంస్కృతిక ప్రదర్శనలు మరుసటి రోజు ఉదయం వరకు పౌరాణిక నాటక ప్రదర్శనలు నిర్వహిస్తారు. హరికథ, బుర్రకథ, భరతనాట్యం, సంగీత విభావరి కూడా ఏర్పాటు చేస్తుంటారు. కోస్తా, ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాలతోపాటు తెలంగాణ నుంచి కూడా పేరొందిన కళాకారులు ఇక్కడ ప్రదర్శనలిచ్చేందుకు వస్తుంటారు. కోవిడ్ తదనంతర పరిణామాల నేపథ్యంలో మధ్యాహ్నం రెండు గంటలకు కార్యక్రమాలను ప్రారంభించి అర్ధరాత్రి రెండు, మూడు గంటల వరకు నిర్వహిస్తున్నారు.

పోటాపోటీగా విద్యుత్ సెట్టింగులు

విద్యుత్ భారీ సెట్టింగులు ఉత్సవాలకు మరింత శోభ తెస్తున్నాయి. ఆలయం ప్రాంగణం, ఆలయం ముందు, వెనుక భాగాల్లో లైటింగ్ ఏర్పాటు బాధ్యతలను మూడు డెకరేషన్ సంస్థలకు ఇస్తుంటారు. వీరు పోటాపోటీగా మిరుమిట్లు గొలిపే కాంతులతో ఆలయ ఆవరణను సర్వాంగ సుందరంగా ముస్తాబు చేస్తారు. ఈ ఏడాది సుమారు రూ.40 లక్షల వ్యయంతో భారీ సెట్టింగులు ఏర్పాటు చేస్తున్నారు. ఉత్సవాల ముగింపు రోజున అమ్మవారికి మహానివేదన అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. ఏటా లక్ష మందికి పైగా భక్తులకు అన్నసమారాధన చేస్తారు. అలాగే ఉత్సవాల్లో భాగంగా ఏటా సినీ ప్రముఖులను ఉత్సవ కమిటీ సత్కరిస్తోంది. ఎస్వీ రంగారావు, కాంతారావు, అల్లు రామలింగయ్య, కైకాల సత్యనారాయణ, అంజలి వంటి ఎందరో కళాకారులు, సినీ డైరెక్టర్లు, సింగర్లు అమ్మవారి సన్నిధిలో సత్కారం పొందారు.

18 ఏళ్లుగా ప్రదర్శనలు



18 ఏళ్లుగా మావుళ్లమ్మ ఉత్సవాల్లో ప్రదర్శనలిస్తున్నాం. ఈ ఏడాది బాల నాగమ్మ సంగు, తులాభారంలో సత్యభామ, భవానీ నాటకం ప్రదర్శించనున్నాం. ఎంతో ప్రసిద్ధి చెందిన మావుళ్లమ్మ ఉత్సవాల్లో నాటకాలను ప్రదర్శించే భాగ్యం దక్కడం గొప్ప అదృష్టంగా భావిస్తాం. – జి.రత్నశ్రీ, కళాకారిణి, కడప

కళారంగానికి ప్రోత్సాహం



ఏటా ఉత్సవాల్లో కళా రంగాన్ని ప్రోత్సహించేందుకు మావుళ్లమ్మ కమిటీ చేస్తున్న కృషి అభినందనీయం. మా వెంకటేశ్వర నాట్యమండలి ట్రూపు ద్వారా 1984 నుంచి మావుళ్లమ్మ ఉత్సవాల్లో ప్రదర్శనలిస్తున్నాం. సత్యహరిశ్చంద్రలో హరిశ్చంద్ర, కురుక్షేత్రంలో అర్జునుడు పాత్ర పోషిస్తుంటాను. –కె.సత్యం నాయుడు, కళాకారుడు, విశాఖపట్నం

సంక్రాంతి సందడి



ఏలూరులోని ఓ పాఠశాలలో రంగవల్లుల పోటీల్లో పాల్గొన్న విద్యార్థినులు

పాఠశాలలు, కళాశాలల్లో సంక్రాంతి సందడి ముందుగానే వచ్చింది. చాలా చోట్ల సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. మరికొన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థల్లో పొంగలి వండటం, రంగవల్లులు, బొమ్మల కొలువులు, భోగి మంటలు లాంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఏలూరు, నరసాపురం, భీమవరంలోని పాఠశాలల్లో నిర్వహించిన సంక్రాంతి సంబరాల దృశ్యాలివి.

– ఫొటోలు: సాక్షి ఫొటోగ్రాఫర్, ఏలూరు/ నరసాపురం/భీమవరం/ పాలకొల్లు అర్బన్/పెంటపాడు



భీమవరంలోని ఓ కళాశాలలో గంగిరెద్దుల విన్యాసాలు



పాలకొల్లు అర్బన్ గురుకుల పాఠశాలలో భోగి మంటను వెలిగిస్తున్న టీటీడీ పాలకమండలి సభ్యుడు మేకా శేషుబాబు



నరసాపురంలోని ఓ పాఠశాలలో ముగ్గులు వేస్తున్న విద్యార్థినులు



పెంటపాడు: అలంపురంలోని ఓ పాఠశాలలో ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

దూర ప్రాంతాలకు వెళ్లి పింఛన్ల అందజేత

మునునూరు: ప్రజలకు సేవ చేయాలనే తలంపుతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకొచ్చిన వలంటీర్ల వ్యవస్థ లబ్ధిదారులకు కొండంత అండనిస్తుంది. ముఖ్యంగా పింఛన్ అందజేతకు వలంటీర్లు చేస్తున్న సేవలను పలువురు కొనియాడుతున్నారు. మండలంలోని లోపూడి గ్రామానికి చెందిన పాదిల తిరుపతయ్య కుమారుడు బాబు దివ్యాంగుడు. వైఎస్సార్ పింఛన్ కానుక అందుకోవాల్సిన సమయానికి కొద్ది రోజుల ముందు అనారోగ్యం వల్ల విజయవాడ ప్రభుత్వ ఆస్పత్రిలో చేరి చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న వలంటీర్ దుబ్బాకు కోమలి మంగళవారం విజయవాడ ప్రభుత్వాస్పత్రికి వెళ్లి పింఛన్‌దారును పరామర్శించి, పింఛన్ నగదును అందజేశారు. వలంటీర్ కోమలిని వైస్ ఎంపీపీ రాజానాయన, జెడ్పీటీసీ సభ్యుడు డా.వరికూటి ప్రతాప్, సర్పంచ్ పేరం కృష్ణ అభినందించారు.



మునునూరు: విజయవాడ ఆస్పత్రిలో పింఛన్ అందజేస్తున్న వలంటీర్

కొయ్యలగూడెంలో..

కొయ్యలగూడెం: గ్రామానికి సోషల్ వెల్ఫేర్ అసిస్టెంట్, వలంటీర్ రాజమండ్రి వెళ్లి పింఛన్ అందజేసి సకాలంలో వృద్ధురాలికి అండగా ఉన్నారు. కొయ్యలగూడెం గ్రామానికి చెందిన దొడ్డ సావిత్రి అనారోగ్య కారణాలతో రాజమండ్రి ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. ఆమెకు పింఛన్‌సొమ్ములు చికిత్స రీత్యా అత్యవసరమని తెలుసుకున్న వలంటీర్ పి.శివకృష్ణ, సోషల్ వెల్ఫేర్ అసిస్టెంట్ సీహెచ్ రాజు మంగళవారం రాజమండ్రి వెళ్లి పింఛన్ అందించారు.



కొయ్యలగూడెం: రాజమండ్రి ఆసత్రిలో సావిత్రికి పింఛన్ అందిస్తున్న దృశ్యం

మొగల్తూరులో..

మొగల్తూరు: కాన్పుకోసం పుట్టింట్లో ఉంటున్న దివ్యాంగురాలైన లబ్ధిదారురాలికి ఓ వలంటీర్ పింఛన్ అందించి అందరి మన్ననలు అందుకున్నాడు. పేరుపాలెం సౌత్ గ్రామానికి చెందిన కడలి దుర్గాభవాని అనే దివ్యాంగురాలు పురిటికోసం ఆమె పుట్టిల్లు పోడూరు మండలం పెనుమదం గ్రామానికి వెళ్లింది. అయితే అనారోగ్యం కారణంగా ఆమె ఈ నెల పింఛన్ తీసుకునేందుకు స్వగ్రామానికి రాకపోవడంతో వలంటీర్ కొండేటి శామ్యూల్ రాజు మంగళవారం పెనుమదం వెళ్లి పింఛన్ అందించారు.



మొగల్తూరు: దివ్యాంగురాలికి పింఛన్ అందిస్తున్న వలంటీర్ శామ్యూల్

లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన వీఆర్వో



సిద్ధాంతంలో ఏసీబీకి చిక్కిన వీఆర్వో ఏసుబాబు

పెనుగొండ: మ్యూటేషన్ చేయడానికి లంచం అడిగిన వీఆర్వోను ఏసీబీ అధికారులు వల వేసి పట్టుకున్నారు. మండలంలోని సిద్ధాంతం గ్రామానికి చెందిన మామిడిశెట్టి సత్యనారాయణ పట్టాదారు పాసు పుస్తకంలో 20 సెంట్లు భూమిని ఆన్‌లైన్ చేయడానికి వీఆర్వో జంప ఏసుబాబును సంప్రదించగా రూ.10 వేలు లంచం అడిగాడు. దీంతో బాధితుడు ఏసీబీ కాల్ సెంటర్ నెంబర్ 14400కు ఫోన్ చేసి ఫిర్యాదు చేశాడు. మంగళవారం ముందుగా చెల్లించిన రూ.2 వేలు మినహాయించి, సిద్ధాంతం వీఆర్వో కార్యాలయంలో రూ.8 వేలు ఇస్తుండగా ఏలూరు రేంజ్ అవినీతి నిరోధక శాఖ అధికారులు ఏసుబాబును రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుని కేసు నమోదు చేసి, అదుపులోకి తీసుకున్నారు. ఈ నేపథ్యంలో ఏసీబీ అధికారులు రెండు బృందాలుగా ఏర్పడి సిద్ధాంతంలోని వీఆర్వో కార్యాలయంతో పాటు తహసీల్దార్ కార్యాలయంలో ఏకకాలంలో తనిఖీలు చేశారు. వీఆర్వో ఏసుబాబును అవినీతి నిరోధక శాఖ ప్రత్యేక న్యాయస్థానంలో హాజరుపరుస్తామని ఏసీబీ డీఎస్పీ శరత్ బాబు తెలిపారు. ఏసీబీ సీఐలు ఎస్వీ భాస్కరరావు, నాగేంద్రబాబు, శివ ప్రసాద్, హ్యాపీ కృపానందం దాడుల్లో పాల్గొన్నారు.

క్లుప్తంగా

ఘనంగా ధనుర్మాస పూజలు


కృష్ణపరమాత్మకు హారతి ఇస్తున్న మహిళలు

తాడేపల్లిగూడెం (టీఓసీ): పట్టణంలో పలు ఆలయాల్లో మంగళవారం ధనుర్మాస పూజలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీనరసింహస్వామి ఆలయం, శ్రీకృష్ణ యోగ ధ్యాన మందిరంలో పల్లకి ఉత్సవాలు నిర్వహించారు. శ్రీకృష్ణపరమాత్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి ముత్యాల హారతి ఇచ్చారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

పాడి రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం


పెంటపాడులో గాలికుంటు టీకాల కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న సంస్థ చైర్మన్ పసల

పెంటపాడు: పాడి రైతుల సంక్షేమమే జగనన్న ప్రభుత్వ ధ్యేయమని మాజీ ఎమ్మెల్యే, జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ పసల కనకసుందర్రావు పేర్కొన్నారు. పెంటపాడు మండలం పడమరవిప్పర్రులో మంగళవారం ఆయన పశువులకు గాళ్లకుంటు వ్యాధులకు సంబంధించి టీకాల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పసల కనకసుందర్రావు మాట్లాడుతూ ఆర్బీకే వ్యవస్థ ద్వారా ఇంటింటికి పాడి రైతుల సేవలు అందిస్తున్నామన్నారు. ప్రతి ఏడాదిలా గాలికుంటు వ్యాధులకు టీకాలు తప్పనిసరిగా పశువులకు వేయించాలన్నారు. దీనికి సంబంధించి టీకాలు అందుబాటులో ఉంచుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఈవో జేసురత్నం, గ్రామ సర్పంచ్ తెంటు జయలక్ష్మి, పార్టీ అధ్యక్షుడు బోణం వీరయ్య, చినిమిల్లి వెంకయ్య, మాజీ సర్పంచ్ పసల చంటి, డాక్టర్ మహేష్, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ఏపీటీఎఫ్ జిల్లా నూతన కౌన్సిల్ సమావేశం

తాడేపల్లిగూడెం (టీఓసీ): ఏపీటీఎఫ్ జిల్లా నూతన కౌన్సిల్ సమావేశం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీటీఎఫ్ సీనియర్ నాయకులు పూరేటి వెంకటరత్నం సంస్మరణ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షురాలు సీహెచ్ మంజుల, ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బీపీ సాల్మన్‌రాజు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు టి.త్రినాథ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బీవీ నారాయణ, అధ్యక్షుడు జి.ప్రకాశం, గౌరవాధ్యక్షుడు పీఎస్వీ ప్రసాద్, ఐ.రాజగోపాల్, లంకా రాజు, పార్వతి, ఝాన్సీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పురుగు మందుల షాపుల్లో తనిఖీలు

తాడేపల్లిగూడెం రూరల్: మండలంలోని మోదుగగుంట గ్రామంలోని ఎరువులు, పురుగు మందుల షాపుల్లో మంగళవారం మండల వ్యవసాయాధికారి ఆర్ఎస్.ప్రసాద్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎరువులు శాంపిల్స్ సేకరించి, తిరుపతి రీజనల్ కోడింగ్ సెంటర్‌కు పంపించినట్లు ఏవో ప్రసాద్ తెలిపారు. అక్కడ నుంచి వచ్చిన ఫలితాలు ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు.

పాలిలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

అత్తిలి: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అర్హత ఉన్న ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ కేతా గౌరీపార్వతి, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొవ్వూరి వెంకటరెడ్డి అన్నారు. అత్తిలి మండలం పాలి గ్రామంలో మంగళవారం వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అమీలుజమా, బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ తోట త్రిమూర్తులు, మండల అధ్యక్షుడు బాలం మహేష్ పాల్గొన్నారు.

బల్లిపాడు హైస్కూల్‌లో ఘనంగా సంక్రాంతి సంబరాలు

అత్తిలి: మండలంలోని బల్లిపాడు జెడ్పీ ఉన్నత పాఠశాలలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులచే నిలచే ముగ్గుల పోటీలు జరిపారు. విద్యార్థులు ప్రదర్శించిన సంక్రాంతి లక్ష్మి, హరిదాసు వేషధారణలు, ఆవుదూడ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వైఎస్సార్‌సీఎం దత్ సంక్రాంతి విశిష్టతను విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పేరెంట్స్ కమిటీ చైర్మన్ ఆకుల మురళీకృష్ణ, ఉపాధ్యాయులు ఎస్ పురుషోత్తం, బాలసుబ్రహ్మణ్యం, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పెన్షనర్స్ సమస్యలు పరిష్కరించాలి

తాడేపల్లిగూడెం (టీఓసీ): పెన్షనర్స్‌కు చెల్లించాల్సిన డీఆర్, పీఆర్సీ బకాయిలను వెంటనే చెల్లించాలని పెన్షనర్స్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. యూనిట్ అధ్యక్షుడు బి.హరికుమార్ అధ్యక్షతన మంగళవారం పెన్షనర్స్ భవనంలో యూనిట్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హరికుమార్ మాట్లాడుతూ ఈహెచ్ఎస్ కార్డులపై అన్ని వైద్య సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్స్ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలతో సిరులు

- మంత్రి కారుమూరి నాగేశ్వరరావు
- ఇరగవరంలో కొనసాగుతున్న ప్రజా దీవెన యాత్ర


రేలంగిలో మంత్రి కారుమూరికి హారతిస్తున్న మహిళలు

ఇరగవరం: రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిదారుల ఇంట సిరులు కురిపించారని రాష్ట్ర పౌరసరఫరాల, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు తెలిపారు. మంగళవారం 9వ రోజు ఇరగవరం మండలంలోని రేలంగి, యర్రాయిచెరువు, ఇరగవరం గ్రామాల్లోని ఆయన చేపట్టిన ప్రజా దీవన యాత్ర సాగింది. ఈ సందర్భంగా మంత్రి కారుమూరి మాట్లాడుతూ తణుకు నియోజకవర్గన్ని 3వేల కోట్లతో నాలుగున్నర సంవత్సరాల్లో మన ప్రభుత్వం అభివృద్ధి చేసిందని తెలిపారు. రెండు కండువాలతో దొంగలు వస్తున్నారు. జాగ్రత్తగా ఉండాలని సూచించారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో ప్రజలందరూ సుఖంగా ఉన్నారని తెలిపారు. కుల, మత, ప్రాంతాలను చూడకుండా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పాలన అందిస్తున్న వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో ప్రజలంతా అండగా నిలవాలని కోరారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా భావించి పరిపాలన చేస్తున్నారని తెలిపారు. పేదల సొంతింటి కల నెరవేర్చేందుకు ఇళ్ల స్థలాలు కొనుగోలు చేసి, 32లక్షల మందికి ఇళ్ల స్థలాలు అందించిన ఘనత సీఎం జగనన్నకే దక్కుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించడం ద్వారా రాష్ట్రంలో సంక్షేమ పాలన కొనసాగుతుందని, లేకపోతే మళ్లీ ప్రజాధనాన్ని దోచుకునే పాలకులు వస్తారని ఆయన తెలిపారు. ప్రతి కుటుంబానికి నాణ్యమైన వైద్యం అందించేందుకు జగనన్న ఆరోగ్య సురక్ష అనే బృహత్తర కార్యక్రమాన్ని ప్రవేశపెట్టామన్నారు. గ్రామ సచివాలయం, వలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రతి ఇంటి వద్దకే పౌర సేవలు అందజేస్తున్నామన్నారు. ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీలు ఏకమై వచ్చినా వైఎస్సార్ సీపీ ఘన విజయం సాధిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పంపన అంజిబాబు, ఎంపీపీ కొప్పిశెట్టి అలివేలు మంగతాయారు, డీసీఎంఎస్ డైరెక్టర్ పెనుమత్స సుబ్బరాజు, మండల పార్టీ అధ్యక్షుడు కొప్పిశెట్టి దుర్గాప్రసాద్, సర్పంచ్ చేబ్రోలు స్వరాజ్యం, ఎంపీటీసీ మెట్ల కిరణ్మయి, మహాలక్ష్మి, మెంట రాజు, నాయకులు చెబ్రోలు పెద్దిరాజు, పులుపు అనిల్, పులుపు సునీల్, పులుపు అక్కమాంబ, పులుపు శ్రీను, వడ్డే మార్కెండేయులు, మైనం పాము, బాబీ తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ స్ఫూర్తి మరువలేనిది


తాడేపల్లిగూడెం రూరల్: నీలాద్రిపురం సచివాలయం వద్ద అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం


తాడేపల్లిగూడెం అర్బన్: ప్రతిజ్ఞ చేస్తున్న వైఎస్సార్ సీపీ యువనేత కొట్టు విశాల్, తదితరులు


పెంటపాడు: అంబేడ్కర్ విగ్రహం వద్ద నినాదాలు చేస్తున్న యువనేత కొట్టు విశాల్, పార్టీ శ్రేణులు

తాడేపల్లిగూడెం రూరల్: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ త్యాగ ఫలాన్ని భారత పౌరులంతా అనుభవిస్తున్నారని, ఆయన స్ఫూర్తి మరువలేనిదని జెడ్పీటీసీ ముత్యాల ఆంజనేయులు అన్నారు. అంబేడ్కర్ స్మృతి వారోత్సవాల్లో భాగంగా మంగళవారం మండలంలోని నీలాద్రిపురం గ్రామంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ ఆంజనేయులు మాట్లాడుతూ దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా విజయవాడలో 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అంబేడ్కర్ రాసిన రాజ్యాంగంలోని ప్రతి అంశాన్ని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసి చూపిస్తున్నారన్నారు. అనంతరం సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజమహేంద్ర వరపు లక్ష్మణరావు, వైఎస్సార్‌సీపీ మండల మహిళా అధ్యక్షురాలు నూనె రాధాకృష్ణకుమారి, సచివాలయ కార్యదర్శి టి.పవన్‌కుమార్, వలంటీర్లు, గృహసారథులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని కడియద్ద, కృష్ణాయపాలెం, నవాబుపాలెం, ఉప్పరగూడెం, మోదుగ గుంట, అప్పారావుపేట, వెంకట్రావుపాలెం, మాధవరం, వెంకట్రామన్నగూడెం, చినతాడేపల్లి, వీరంపాలెం, పట్టింపాలెం, బంగారుగూడెం, జగన్నాథపురం తదితర గ్రామాల్లో అంబేడ్కర్ స్మృతి వారోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు.

దళితుల దేవుడు అంబేడ్కర్

తాడేపల్లిగూడెం అర్బన్ : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ దళితుల దేవుడని వైఎస్సార్‌సీపీ యువనేత కొట్టు విశాల్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన అంబేడ్కర్ వారోత్సవాల్లో భాగంగా తాడేపల్లిగూడెం పట్టణంలోని పోలీస్ ఐలాండ్, తాలూకా ఆఫీసు సెంటర్ వద్ద ఉన్న అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొట్టు విశాల్ మాట్లాడుతూ విజయవాడ స్వరాజ్‌మైనాధానం వద్ద 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి దానిని జాతికి అంకితం చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదర్శనీయుడన్నారు. ఆర్డీవో చెన్నయ్య మాట్లాడుతూ నేటి యువత అంబేడ్కర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని భారతదేశ ఔన్నత్యాన్ని మరింత పెంచే దిశగా నడుచుకోవాలని అభిలషించారు. అంబేడ్కర్ విగ్రహాల వద్ద ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ బోర్డులపై సంతకాలు చేశారు. తాడేపల్లిగూడెం పట్టణంలోని పోలీస్ ఐలాండ్ వద్ద ఉన్న అంబేడ్కర్ విగ్రహ ప్రాంగణాన్ని సుందరీకరణ చేసి అంబేడ్కర్ ల్యాండ్ మార్కుగా చేసేందుకు రూ. 7లక్షలతో ప్రణాళిక సిద్ధం చేశామని మున్సిపల్ కమిషనర్ డాక్టర్ అనపర్తి శామ్యూల్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ తహసీల్దార్ శివప్రసాద్, మున్సిపల్ ఎంఈ డి మురళీకృష్ణ, ముప్పిడి సంపత్‌కుమార్, కర్రి భాస్కరరావు, బోణం విజయనిర్మల, దింటకుర్తి లీలావతి, తెన్నేటి జగ్జీవన్, చీకటిమల్లి మంగరాజు, బొద్దాని శ్రీనివాస్, కోసూరి నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహావిష్కరణకు తరలిరండి

పెంటపాడు: విజయవాడ పీడబ్ల్యూ గ్రౌండ్‌లో ఈ నెల 19న నిర్వహించే భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహావిష్కరణకు అంబేడ్కర్‌వాదులు, మానవతావాదులు, దళిత బహుజన సంఘాల నాయకులంతా హాజరుకావాలని యువనేత కొట్టు విశాల్ పేర్కొన్నారు. పెంటపాడులోని అంబేడ్కర్ సెంటర్‌లోని మంగళవారం అంబేడ్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏఎంసీ చైర్మన్ ముప్పిడి సంపత్‌కుమార్, ఎంపీపీ దాసరి హైమావతి, మండలంలోని అన్ని గ్రామాల పార్టీ నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

జగన్ పాలనలో అన్ని వర్గాలకూ మేలు


వేల్పూరులో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

తణుకు టౌన్: రాష్ట్రంలో అన్ని వర్గాలకూ మేలు చేకూర్చాలంటే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మరోసారి అధికారంలోకి రావాలని తణుకు మండల పరిషత్ అధ్యక్షుడు రుద్ర ధనరాజు చెప్పారు. మంగళవారం సాయంత్రం తణుకు రూరల్ మండలం వేల్పూరు గ్రామంలోని 1వ సచివాలయం వద్ద వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు బోడపాటి వీర్రాజు అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థుల ఉన్నత చదువు అందించడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని, అందుకే విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని తెలిపారు. జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా పేదలందరికీ కార్పొరేట్ స్థాయి వైద్యం అందజేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో అమలు చేసిన వివిధ సంక్షేమ పథకాలకు సంబంధించిన బోర్డును ఆవిష్కరించారు. సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన పార్టీ జెండాను మండల పార్టీ అధ్యక్షుడు బోడపాటి వీర్రాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు ముళ్లపూడి అన్నపూర్ణదేవి, వైస్ ఎంపీపీ శేషుకుమారి, మండల సచివాలయాల కన్వీనర్ కరిబండి రాజేష్, ఎంపీడీవో కే కిరణ్ కుమార్, ఈవోపీఆర్డీ కోటేశ్వరరావు, గ్రామ కార్యదర్శి గంగాధరరావు, గ్రామ కమిటీ అధ్యక్షుడు దుర్గాప్రసాద్, సొసైటీ అధ్యక్షుడు పెనుమర్తి వెంకట్రామన్న, ఎంపీటీసీలు చంద్రు శ్యామల, విజయ దుర్గ, సుజాతలతో పాటు సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, గృహ సారథులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

అందరి ఆరోగ్యం ప్రభుత్వ లక్ష్యం


తాడేపల్లిగూడెం రూరల్: రోగులకు పరీక్షలు చేస్తున్న దృశ్యం


అత్తిలి: ఉనికిలిలో వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

తాడేపల్లిగూడెం రూరల్: అందరి ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీడీవో ఎం.విశ్వనాథ్ అన్నారు. మంగళవారం మండలంలోని అప్పారావుపేట ఎంపీయూపీ స్కూల్ ఆవరణలో జగనన్న ఆరోగ్య సురక్ష 2.0 కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో విశ్వనాథ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వైద్యాన్ని గ్రామ స్థాయికి తీసుకొచ్చిందన్నారు. ఇక్కడ వైద్య పరీక్షలు చేయించుకున్న వారిలో అవసరమైన వారికి ఉన్నతమైన వైద్యం అందించడం జరుగుతుందన్నారు. అలాగే మందులను సైతం క్యాంపులోనే ఇస్తున్నారన్నారు. భవిష్యత్‌లో నెల నెలా ఇంటి వద్దనే అందిస్తారన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. అనంతరం వైద్యులు ఎ.వెంకటేష్, సింధూ, చైతన్యకుమార్ తదితరులు రోగులకు వైద్య పరీక్షలు చేసి, మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్పీటీసీ మార్లపూడి సుబ్బారావు, సర్పంచ్ ఆరుగొలను శ్రీనివాస్, వెంకట్రావుపాలెం సర్పంచ్ ఎలిపే గాంధీ, పంచాయతీ ఈవో ఆర్‌వీ.బ్రహ్మం, నాయకులు అడపా హరిబాబు, మాదేపల్లి సూర్యనారాయణ, సోమలంక వెంకటరత్నం, నారిపిరెడ్డి సూర్యనారాయణ, వగ్వాల మాధవ్, ఎంఎల్‌హెచ్‌పీలు వి.రూత్, ఎం.ఆశాలత, టి.తారక్ రామ్, పి.రవికుమార్, ఏఎన్ఎంలు టి.ఝాన్సీలక్ష్మీబాయి, జే.వనుములమ్మ, జి.రాజేశ్వరి, ఆరోగ్య మిత్ర ఎం.సుగుణ, హెచ్ఎస్ అశోక్‌బాబు, ఎంపీహెచ్‌వో వెంకటేశ్వరరావు, ఫార్మాసిస్ట్ అప్పన్న, వలంటీర్లు పాల్గొన్నారు.

ఉనికిలిలో జగనన్న ఆరోగ్యసురక్ష శిబిరం

అత్తిలి: ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన 2వ విడత జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఉనికిలి సొసైటీ అధ్యక్షుడు వట్టికూటి సూర్యనారాయణ అన్నారు. మంగళవారం అత్తిలి మండలం ఉనికిలి సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. శిబిరానికి హాజరైన రోగులకు వైద్యులు వైద్యపరీక్షలు జరిపారు. ప్రజా ప్రతినిధుల చేతుల మీదుగా రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి వెలగల అమ్మిరెడ్డి, వట్టికూటి రాము, సెక్రటరీ ఫణిరాజు, ఆరోగ్యసిబ్బంది పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షను సద్వినియోగం చేసుకోండి

తాడేపల్లిగూడెం (టీఓసీ): జగనన్న ఆరోగ్య సురక్షను ప్రజలలోకి చేరవేసి, ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని, వైద్య పరీక్షలు జరిపించే విధంగా చూడాలని జిల్లా డీలాట్ ఆఫీసర్ డాక్టర్ భాను నాయక్ అన్నారు. ఏరియా ఆసుపత్రి, వీకర్స్‌కాలనీ అర్బన్ హెల్త్ సెంటర్లను సోమవారం సందర్శించి, సిబ్బందికి పలు విషయాలపై అవగాహన కల్పించారు. ఏఆర్టీ సెంటర్, క్షయ నివారణ విభాగాలను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ క్షయ వ్యాధిపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని, ప్రజలు సకాలంలో వైద్య పరీక్షలు చేయించుకునే విధంగా చూడాలని వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరం

పెంటపాడు: జగనన్న ఆరోగ్యసురక్ష పేదలకు వరం అని ఎంపీపీ దాసరి హైమావతి పేర్కొన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఆకుతీగపాడు గ్రామంలో సర్పంచ్ దాసం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ జగనన్న సురక్షను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కైగాల శ్రీనివాస్, పార్టీ గౌరవ అధ్యక్షుడు గుండుమోగుల సాంబయ్య, వైద్యాధికారి తోట రాజేష్, డాక్టర్ పూజితలు, ఎంపీడీవో సీహెచ్. బాలాజీ, ముదునూరు ఆరోగ్యసిబ్బంది, ఆశావర్కర్లు, ఏఎన్ఎంలు, పారామెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మంత్రి కారుమూరిపై అనుచిత వ్యాఖ్యలు సహించం


మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ నాయకులు

ఇరగవరం: రాష్ట్ర పౌర సరఫరాల, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావుపై టీడీపీ నాయకులు, మాజీ ఎమ్మెల్యే అరిమిల్లి రాధాకృష్ణ చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ తణుకు నియోజకవర్గంలోని వైఎస్సార్ సీపీ నాయకులు మంగళవారం ఇరగవరం ఎంపీడీవో కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సంకల్ప యాత్రకు వస్తున్న స్పందన చూసి ఓర్వలేక రాష్ట్ర పౌరసరఫరాల, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావును ఉద్దేశించి టీడీపీ నాయకులు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. మాజీ ఎమ్మెల్యే వేల్పూరులో బీసీల మధ్య గొడవలు పెట్టి వారు నిర్మించుకున్న కమ్యూనిటీ హాల్ నిర్మాణాన్ని నిలిపి వేశారని విమర్శించారు. వంగవీటి రంగా విగ్రహం చెత్త కుప్పలో పడవేసిన చరిత్ర మాజీ ఎమ్మెల్యే రాధాకృష్ణది అయితే, రంగా విగ్రహాలను తణుకు, దువ్వ, కె ఇల్లిందలపర్రు, అత్తిలిలో పెద్ద ఎత్తున ఏర్పాటు చేసి కాపులను కడుపులో పెట్టుకున్న ఘనత మంత్రి కారుమూరికి దక్కుతుందన్నారు. మంత్రి పదవి సాధించి చరిత్ర సృష్టించి తణుకు నియోజకవర్గానికి ఎంతో పేరు, ప్రఖ్యాతి తీసుకువచ్చి ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తున్న మంత్రి కారుమూరిపై టీడీపీ నాయకులు అభ్యంతరకర వ్యాఖ్యలు చేయడం బాధాకరమని అన్నారు. శెట్టిబలిజ కులానికి చెందిన ఎస్సైని ఆఫీసుకు పిలుపించుకుని కింద కుర్చోబెట్టిన సంస్కృతి రాధాకృష్ణది అని గుర్తు చేశారు. వేల్పూరులో 30 పడకల ఆసుపత్రి నిర్మాణం అభివృద్ధి కాదా అని వైఎస్సార్ సీపీ నాయకులు ప్రశ్నించారు. బీసీలు, ఎస్సీలు టీడీపీ నుంచి బయటకు రావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తణుకు నియోజకవర్గ పరిశీలకుడు జక్కంశెట్టి సత్య రాజేంద్ర ప్రసాద్, ఎంపీపీ అలివేలు మంగతాయారు, తణుకు, అత్తిలి, ఇరగవరం మండల పార్టీ అధ్యక్షులు బోడపాటి వీర్రాజు, పైబోయిన సత్యనారాయణ, కొప్పిశెట్టి దుర్గా ప్రసాద్, డీసీఎంఎస్ డైరెక్టర్ పెన్మెత్స సుబ్బరాజు, నాయకులు చేబ్రోలు పెద్దిరాజు, తణుకు నియోజకవర్గ నాయకులు మంగెన సూర్య, మోహర్ అన్సారీ, కిరణ్మయి, జుత్తిగ కిషోర్ పాల్గొన్నారు.

లక్ష్య సాధనకు విద్యార్థులు శ్రమించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో చిన్నయ్య

తాడేపల్లిగూడెం (టీఓసీ): లక్ష్య సాధనకు విద్యార్థులు శ్రమించాలని తాడేపల్లిగూడెం ఆర్డీవో చిన్నయ్య అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వార్షిక మహోత్సవం సోమవారం ప్రధాన అధ్యాపకులు వెంకట రమణ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆర్డీవో చిన్నయ్య మాట్లాడుతూ విద్యార్థులు చదువుల్లో రాణించి ఉన్నత శిఖరాలను అందుకోవాలని అన్నారు. జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి కేవీ సత్యనారాయణ మాట్లాడుతూ ఉత్తమ ఫలితాలు కోసం విద్యార్థులు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా క్రీడల్లో రాణించిన విద్యార్థులకు బహుమతులు, జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ ఉన్నత పాఠశాల హెచ్ఎం ఎం.సత్యనారాయణ, విశ్రాంత ఆర్టీసీ ఇంజనీర్ మురళీకృష్ణ, అధ్యాపకులు శ్రీనివాసరావు, నాగార్జున, నాగమణి, నిర్మల లక్ష్మి, సీతామహాలక్ష్మి, శిరీష, తిరుపతయ్య, మాణిక్యం రాజా, యూసఫ్ తదితరులు పాల్గొన్నారు.

కోడి పందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు

తణుకు టౌన్: సంక్రాంతి నేపథ్యంలో కోడి పందేలు, జూదం, గుండాట తదితర జూద క్రీడలు ఆడడంపై హైకోర్టు నిషేధ ఆజ్ఞలు విధించినట్లు తహసీల్దార్ పీఎస్‌డీ ప్రసాద్ తెలిపారు. మంగళవారం తణుకు తహసిల్దార్ కార్యాలయంలో పోలీస్, రెవిన్యూ, సచివాలయ సిబ్బందితో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగను బంధువులు, కుటుంబసభ్యులతో ఆనందంగా జరుపుకోవాలని సూచించారు. కోడిపందేలు, జూదం, గుండాట తదితర జూదక్రీడలు ఆడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో తణుకు పట్టణ, రూరల్ ఎస్ఐలు, మున్సిపల్, రెవిన్యూ, గ్రామ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

15 నుంచి రాష్ట్ర స్థాయి చెడుగుడు పోటీలు

తాడేపల్లిగూడెం రూరల్: మండలంలోని ఉప్పరగూడెం గ్రామంలో ఈ నెల 15 నుంచి 17వ తేది వరకు రాష్ట్ర స్థాయి చెడుగుడు పోటీలు నిర్వహించనున్నట్టు అంబేడ్కర్ కమిటి సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనదలచిన టీమ్‌లు రూ.200లు రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించాలన్నారు. చెడుగుడు పోటీల్లో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీ య, తృతీయ బహుమతులు వరుసగా రూ.30వేలు, రూ.25లు, రూ.20వేలు, నాల్గవ బహుమతిగా రూ.10వేలు, బెస్ట్ టీమ్‌కు రూ.5వేలు అందజేస్తున్నట్లు తెలిపారు. ఇతర వివరాలకు 6303399281, 63025 88443ని సంప్రదించాలని కోరారు.

నేటి నుంచి మండల స్థాయి 'ఆడుదాం ఆంధ్ర' పోటీలు

తాడేపల్లిగూడెం రూరల్: ఆడుదాం ఆంధ్రా ఆటల పోటీలు మండల స్థాయిలో ఈ నెల 10 నుంచి 20వ తేది వరకు నిర్వహించనున్నట్టు ఎంపీడీవో ఎం.విశ్వనాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. క్రికెట్, బ్యాడ్మింటన్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ విభాగాల్లో ఉదయం 9.30 గంటలకు ప్రారంభమవుతాయన్నారు. మాధవరం జిల్లా పరిషత్‌లో క్రికెట్, పెద తాడేపల్లి వాసవి ఇంజనీరింగ్ కళాశాలలో కబడ్డీ, వాలీబాల్, బ్యాడ్మింటన్, ఖోఖో పోటీలు జరుగుతాయన్నారు.